**SET – 4**

**Series : TYM**

**Code No. 57**

**Roll No.** | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నపత్రంలో **8** అచ్చయిన పుటలు ఉన్నాయా తనిఖీ చేసుకోండి.
- ఈ ప్రశ్నపత్రంలో కుడి పక్కన ఇచ్చిన కోడ్ నంబరును సమాధాన పత్రంలో తప్పకుండా రాయాలి.
- ఈ ప్రశ్నా పత్రంలో **16** ప్రశ్నలు ఉన్నాయా తనిఖీ చేసుకోండి.
- జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయాండి.
- ప్రశ్నపత్రాన్ని చదవడానికి 15 నిమిషాలను కేటాయించారు. ప్రశ్నపత్రం 10.15 గంటలకు ఇస్తారు. విద్యార్థులు 10.15 నుంచి 10.30 వరకు ప్రశ్నాపత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ సమయంలో జవాబులు రాయకూడదు.
- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు తెలంగాణ

# TELUGU TELANGANA

సమయం : **3** గంటలు | మొత్తం మార్కులు : **80**

*Time allowed : **3** hours* | *Maximum Marks : **80***

This Question Paper will be divided into four sections :

| | | |
|---|---|---|
| Section A | Reading Comprehension | 10 Marks |
| Section B | Writing | 14 Marks |
| Section C | Grammar | 24 Marks |
| Section D | Literature | 32 Marks |

## భాగం – ఎ (Section – A) (10 Marks)

1. ఈ క్రింది గద్యాంశాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. **5 × 2 = 10**

తెలంగాణ ప్రాంతంలో జరిగిన ప్రజా ఉద్యమాలు రైతాంగ పోరాటాలు, సామాజిక, ఆర్థిక అణచివేతలు ఇక్కడి సాహితీవేత్తల రచనల మీద తీవ్ర ప్రభావం చూపాయి. ఇలాంటి నేపథ్యం నుండి కవిగా ఎదిగి, కథా రచయితగా ప్రసిద్ధి చెందినవారే బోయ జంగయ్య. అంబేద్కర్‌లాగే బాల్యంలో తరగతిగది బయట ఉండి చదువుకున్నారు జంగయ్య. ఆయన రచనల్లో ఆవేదన, కసి, ఆవేశం కనిపిస్తుంటాయి. చీకటి చరిత్రలోపడి కనిపించని ఎందరో జంగయ్య సాహిత్యంలో పాత్రలుగా మనకు కనబడతారు. అందుకే జంగయ్యను "తెలంగాణ రావిశాస్త్రి" అని పురాణం సుబ్రహ్మణ్య శర్మ పిలుచుకునే వారు. 1975 లో జంగయ్య రాసిన 'అమ్మా కుంటోన్ని' అనే కవిత సంచలనం సృష్టించింది. 'అరటి ఆవేదన' లో అరటి చెట్టును ఓ మనిషిగా తల్లిగా భావించి దాని ఆత్మఘోషను ప్రతీకాత్మకంగా చెప్పారు. తన కథల్లో నవలల్లో తెలంగాణ భాషను పాత్రలకు మాత్రమే వాడి వాటిని ఉదాత్తంగా మలిచారు. వందలాది కథలు, మూడు నవలలు రాసారు. వారి నవలల్లో పాఠకాదరణ పొందిన 'జాతర' అనే నవలను 1995 లో మైసూరు విశ్వవిద్యాలయం తమ బీఈడీ విద్యార్థులకు ఉపవాచకంగా ప్రవేశపెట్టింది. 'ఎచ్చరిక ' కథా సంపుటానికి శ్రీ శ్రీ స్మారక స్వర్ణ పతకం లభించింది. తెలుగు విశ్వవిద్యాలయం 2003 లో గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. ఎలాంటి ముద్ర లేకుండా స్వతంత్రంగా, స్వేచ్ఛగా రచనలు చేసి నిలిచిన రచయిత అతడు. 2016 మే 7 న నిష్క్రమించిన జంగయ్య జీవితంమీద సమగ్ర రచన రావాలి. సాహిత్యంలో ఆయన స్థానం విస్పష్టంగా ఖరారు కావాల్సి ఉంది.

**ప్రశ్నలు :**

(i) అంబేద్కర్ బాల్యంలో ఎక్కడ ఉండి చదువుకున్నారు ?

(అ) ఇంటిలో ఉండి (ఆ) ఊరి బయట ఉండి
(ఇ) తరగతి గది బయట ఉండి (ఈ) గురుకులంలో ఉండి

(ii) బోయ జంగయ్యగారి రచనలలో ఎటువంటి భావాలు కనిపిస్తాయి ?

(అ) ఆనందం, సంతోషం (ఆ) ఆవేదన, కసి, ఆవేశం
(ఇ) కరుణ, విచారం (ఈ) ఆగ్రహం, కోపం, దయ

(iii) పురాణం సుబ్రహ్మణ్య శర్మ జంగయ్యను ఏమని పిలిచేవారు ?

(అ) తెలంగాణ పితామహ (ఆ) తెలంగాణ శ్రీశ్రీ

(ఇ) తెలంగాణ రామశాస్త్రి (ఈ) తెలంగాణ రావిశాస్త్రి

(iv) 'ఎచ్చరిక' కథాసంపుటానికి ఏ పురస్కారం లభించింది ?

(అ) శ్రీశ్రీ స్మారక స్వర్ణ పతకం (ఆ) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

(ఇ) దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు (ఈ) గృహలక్ష్మి స్వర్ణ పతకం

(v) తన నవలల్లోని పాత్రల్లో జంగయ్య గారు ఏ భాషను వాడేవారు ?

(అ) హిందీ భాష (ఆ) తెలంగాణ భాష

(ఇ) రాయలసీమ భాష (ఈ) కోస్తాంధ్ర భాష

## భాగం – బి (Section – B) (14 Marks)

2. క్రింద సూచించిన పేరు చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి.

**1 × 6 = 6**

తమ ప్రాంతంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కుక్క కాటువల్ల రేబిస్ వ్యాధి వచ్చి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఈ కుక్కల బెడద తగ్గించి వాటిని 'బ్లూక్రాస్' సంస్థకు అప్పజెప్పేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గాంధీ నగర్, ఆర్మూరు నిజామాబాద్ జిల్లా నుండి రాము రాసినట్లుగా పారిశుధ్ధ్య శాఖ అధికారి, మునిసిపల్ కార్యాలయం వారికి లేఖ రాయండి.

3. నీ పేరు అఖిల్. ఆగస్టు 26వ తేదీన అతివృష్టి కారణంగా నీ స్నేహితుడు ఉన్న వీధి, వారి ఇల్లు జలమయమై పోయాయి. వారి దీనస్థితిని చూసి నీవు ఎలా స్పందించి సహాయం చేసావో దినచర్య రూపంలో నూరు పదాలలో రాయండి. **1 × 4 = 4**

4. నీ పేరు స్వరూప, హైదరాబాదులో నివసిస్తున్నావు. మీ ప్రాంతంలో ఉన్న 'మంగళం' బహుళ అంతస్థుల దుకాణ సముదాయం (మాల్)లో జరిగిన అగ్ని ప్రమాదం నీవు చూడడం జరిగింది. కింది ఆధారాలతో దినపత్రికకు నూరు పదాలలో వార్తా నివేదిక తయారు చేయండి. **1 × 4 = 4**

జనవరి 4 – విద్యుత్ ప్రసారంలో లోపం – మంగళంమాల్‌లో అంటుకున్న విద్యుత్ తీగలు – అప్రమత్తులైన యాజమాన్యం – అత్యవసర ద్వారాలు తెరిపించటం - అగ్నిమాపకదళం తక్షణే స్పందించుట – ప్రజలందరూ క్షేమము - భద్రతా ప్రమాణాలు పాటించటం వల్ల ప్రమాదం తప్పిందని ప్రమాద స్థలాన్ని దర్శించిన కెలక్టరు సుధాకర్‌గారు వివరించుట – యాజమాన్యాన్ని ప్రశంసించుట – భద్రతా ప్రమాణాలు పాటించని కట్టడాల నిర్మాణానికి ఆమోదం దొరకదని తెలియబరుచుట.

## భాగం – సి (Section – C) (24 Marks)

5. క్రింది పద్యపాదానికి గణ విభజన చేసి దిగువన ఈయబడిన ప్రశ్నలకు క్రింద గల సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి. **3 × 1 = 3**

నీవారై చనువారిలో నొకడనై నిన్‌గొల్చు భాగ్యంబు నా

(i) పై పద్యపాదంలో ఉన్న గణాలు ఏవి ?

(అ) భ, ర, న, భ, భ, ర, వ　　(ఆ) మ, స, జ, స, త, త, గ

(ఇ) స, భ, ర, న, మ, య, వ　　(ఈ) న, జ, భ, జ, జ, జ, ర

(ii) పై పద్యపాదంలో యతిమైత్రి ఎన్నో అక్షరం ?

(అ) 11 వ అక్షరం　　(ఆ) 12 వ అక్షరం

(ఇ) 13 వ అక్షరం　　(ఈ) 14 వ అక్షరం

(iii) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

(అ) శార్దూలం　　(ఆ) ఉత్పలమాల

(ఇ) చంపకమాల　　(ఈ) మత్తేభం

6. క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరైన జవాబును ఎంచుకొని రాయండి. **3 × 1 = 3**

(i) "పిల్లలందరు దోసపండ్లోలె, ఉంకు చెండ్లోలె కళకళలాడ్తుండరు." ఇందులో ఏ అలంకారము ఉంది ?

(అ) క్రమాలంకారం (ఆ) ఉపమాలంకారం

(ఇ) అతిశయోక్తి అలంకారం (ఈ) అర్థాంతరన్యాసాలంకారం

(ii) అతిశయోక్తి అలంకార లక్షణం

(అ) ఉపమానోపమేయములకు సాదృశ్య వర్ణనం.

(ఆ) సమర్థించవలసిన అర్థాన్ని సమర్థించుట.

(ఇ) క్రమమునకు క్రమికాన్వయము చెప్పుట.

(ఈ) చెప్పవలసిన దానికన్నా ఎక్కువ చేసి చెప్పుట.

(iii) అర్థాంతరన్యాసానికి ఉదాహరణ

(అ) వాన జాణ చినుకు పూలను చల్లింది.

(ఆ) గాంధీజీ స్వాతంత్ర్యమును సాధించారు. మహాత్ములు పూనుకుంటే సాధించలేనిది లేదు.

(ఇ) మా ఊర్లో కొండ మీదకి ఉన్న మెట్లు ఆకాశానికి నిచ్చెనలా ఉంటాయి.

(ఈ) బూర్గులవారు అలనాటి వామనమూర్తివలె ఇంతింత్రై ముల్లోకాలు ఆక్రమించేవారు.

7. క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి. **3 × 1 = 3**

(i) రూపక సమాసానికి ఉదాహరణ

(అ) రాజకుమారుడు (ఆ) ధైర్యోత్సాహములు

(ఇ) సప్తగిరులు (ఈ) నగరారణ్యము

(ii) 'మచ్చెకంటి' ఈ సమాసానికి విగ్రహ వాక్యం రాయండి.

(అ) మచ్చెములు కన్నులలో కలది.

(ఆ) మచ్చెముల వంటి కన్నులు గలది.

(ఇ) మచ్చెములు, కన్నులు గలది.

(ఈ) కన్నుల వంటి మచ్చెములు కలది.

(iii) ఉభయపదార్థ ప్రాధాన్యత గలది

(అ) ద్విగు సమాసము (ఆ) ద్వంద్వ సమాసము

(ఇ) బహువ్రీహి సమాసము (ఈ) రూపక సమాసము

8. క్రింది ప్రశ్నల దిగువ నిచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి.

**6 × 1 = 6**

(i) 'అందదుకు' ప్రభృతులు యథాప్రయోగంబుగా గ్రాహ్యంబులు, – పై సూత్రమునకు ఉదాహరణ

(అ) చిట్ట చివర (ఆ) నానాడు

(ఇ) ఉండు ముండుము (ఈ) విచ్చిల విడి

(ii) 'రక్తపు పోటు' సంధి విడదీయండి.

(అ) రక్తపు + పోటు (ఆ) రక్తం + పోటు

(ఇ) రక్తము + పోటు (ఈ) రక్త + పోటు

(iii) 'కడు + అనుగు' సంధి జరిగిన తరువాత ఏర్పడు రూపమేది ?

(అ) కడనుగు (ఆ) కట్టనుగు

(ఇ) కడుఅనుగు (ఈ) కట్టానుగు

(iv) 'ప్రథమ మీది పరుషములకు గసడదవలగు' ఈ సూత్రమునకు ఉదాహరణ

(అ) రారు గదా (ఆ) అపుడు సనియె

(ఇ) ఊరు వల్లెలు (ఈ) వాడుకంసారి

(v) 'పేదాదులు' అనగా ఏవి ?

(అ) జవ, మనుమ, గొడ్డు (ఆ) ఏది, ఏమి, ఏవి

(ఇ) కడ, చివర, కొన (ఈ) కొను, తిను, మను

(vi) అమ్మహాసాధ్వి సంధి విడదీయండి.

(అ) అమ్మ + హాసాధ్వి (ఆ) ఆ + మ్మహాసాధ్వి

(ఇ) ఆ + మహాసాధ్వి (ఈ) అ + మ్మహాసాధ్వి

9. ఈ క్రింది వాక్యాలలో పర్యాయ పదాలను గుర్తించి రాయండి. **3 × 1 = 3**

(i) గృహమే కదా స్వర్గసీమ అన్నట్లు కొత్త ఇంట్లో మేము ఆనందంగా ఉన్నాము.

(ii) కృష్ణుడు మురళీ రవముతో గోపికలను ఆకట్టుకొనేవాడు. ఆ శబ్దానికి సంతోషపడని గోవులు ఆనాడు లేవు.

(iii) కార్తీక పౌర్ణమినాడు చంద్రికలు లోకమంతా వ్యాపించగా మహిళలు ఆ వెన్నెలలో దీపాలు పెడతారు.

10. క్రింది జాతీయాలలో **రెండింటికి** అర్థాలు రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి.

**2 × 2 = 4**

(i) భగీరథ ప్రయత్నం
(ii) పట్టుగొమ్మ
(iii) పూసగుచ్చినట్లు
(iv) శ్రీకారం చుట్టు

11. క్రింది సామెతలలో **రెండింటికి** అర్థాలు రాయండి. **2 × 1 = 2**

(i) నోరు మంచిదైతే ఊరు మంచిదౌతుంది.
(ii) ఏ గూటి చిలుక ఆ గూటి పలుకే పలుకుతుంది.
(iii) కొరివితో తల గోక్కొను.
(iv) చెవిటివాని ముందు శంఖమూదినట్లు.

## భాగం – డి (Section – D) (32 Marks)

12. క్రింది ప్రశ్నలలో **రెండింటికి నూరేసి** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

(i) సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారు ?
(ii) గోలకొండ పట్టణం పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.
(iii) కొత్తబాట పాఠం ఆధారంగా పల్లెలో వచ్చిన మార్పులను విశ్లేషిస్తూ రాయండి.
(iv) సామల సదాశివగారు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారిని గురుస్థానీయులుగా ఎందుకు భావించారో వివరించండి.

13. క్రింది ప్రశ్నలలో **మూడింటికి అరవైయేసి** పదాలలో సమాధానాలు రాయండి.

**3 × 2 = 6**

(i) సంపాదకీయాల్లోని భాష, శైలి ఎట్లా ఉంటుంది ?
(ii) చెరువుల ప్రాముఖ్యత ఏమిటి ?
(iii) "అందరు యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక రిటైర్డ్ రెవిన్యూ ఆఫీసర్ అధ్యక్షత వహించడమేమిటి" అని సామల సదాశివగారు అనుకోవడంలో ఉద్దేశమేమై ఉంటుంది ?
(iv) గోలకొండ పాదుషాలు సాహిత్య పోషకులు అనడానికి ఉదాహరణలు తెలపండి.

14. క్రింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

(i) తెలగాణమ్మున గడ్డిపోచయున్ సంధించెన్ కృపాణమ్ము ! రా
జలలాముండను వాని పీచమడచన్ సాగించె యుద్ధమ్ము ! భీ
తిలి పోయెన్ జగమెల్ల యేమియగునో తెల్యంగరాకన్ ! దిశాం
చలముల్ శక్ర ధనుఃపరంపరలతో సయ్యాట లాడెన్ దివిన్

(ii) ఆ కంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నంగడు నంగలార్చెదవు మేలే ? లెస్స ! శాంతుండవే !
నీకంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్
శాకాహారులు( గంద భోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్ !

15. క్రింది ప్రశ్నలలో **రెండింటికి నూరేసి** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

(i) సిరి మూటగట్టుకొని పోవంజాలిరే అనడంలో బలిచక్రవర్తి ఆంతర్యమేమై ఉంటుంది ?

(ii) నేడు నగర జీవనం ఎందుకు సంక్లిష్టంగా మారిందో విశ్లేషించండి.

(iii) మంచి పంటలు పండడానికి రైతు చేసే శ్రమ ఎలాంటిదో వివరించండి.

(iv) శతక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఎట్లా ఉపయోగపడతాయో విశ్లేషించి రాయండి.

16. క్రింది ప్రశ్నలలో **రెండింటికి నూట ఇరవై** యేసి పదాలలో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(i) దశరథుని పుత్ర జననం గురించి రాయండి.

(ii) భరతుని పాదుకా పట్టాభిషేకం గురించి రాయండి.

(iii) వాలి, సుగ్రీవుల విరోధం గురించి తెలపండి.

(iv) హనుమంతుడు సీతాన్వేషణకై బయలుదేరిన విధమెట్టిది ?